సాక్షి
గుంటూరు
9
శనివారం । 4 । మే । 2024



క్రోసూరులో సీఎం వైఎస్ జగన్‌ను చూసేందుకు భవనాలపైకి ఎక్కిన జనం



మధ్యాహ్నం 2.00 గంటలకు
పల్నాడు జిల్లా క్రోసూరులో జరిగిన సీఎం వైఎస్ జగన్ ఎన్నికల ప్రచార సభకు పోటెత్తిన జనసందోహంలో ఓ భాగం

క్రోసూరులో జనకెరటం

- సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఎన్నికల ప్రచార సభకు పోటెత్తిన జనం
- మిట్ట మధ్యాహ్నం 44 డిగ్రీల ఉష్ణోగ్రతనూ లెక్కచేయని అభిమానసంద్రం
- మళ్లీ ఫ్యాన్ గుర్తుకు ఓటేస్తామంటూ మిన్నంటిన నినాదాలు
- చంద్రబాబు మేనిఫెస్టోను మేం నమ్మం అంటూ ఛీకొట్టిన ప్రజానీకం
- ఎమ్మెల్యే అభ్యర్థి నంబూరు శంకరరావు పేరు చెప్పగానే జేజేలతో కేరింతలు
- ఎంపీ అభ్యర్థి అనిల్‌కుమార్‌యాదవ్‌ను గెలిపించుకుంటామంటూ గొంతులు కలిపిన వైఎస్సార్ సీపీ శ్రేణులు

సాక్షి, నరసరావుపేట: 44 డిగ్రీలకుపైగా ఉష్ణోగ్రత అయినా వారి ముఖాల్లో ఎలాంటి అలసట కనిపించలేదు.. అభిమాన నేతను చూసిన ఆనందమే కనిపించింది. అభిమాన తరంగం ముందు భానుడి భగభగలు ఆత్మీయ జల్లులా మారాయి. ఉప్పెనలా తరలివచ్చిన స్టార్ క్యాంపెయినర్లకు ఎండ ప్రభావం అడ్డురాలేదు. జననేత రాకతో క్రోసూరు జనసంద్రమైంది. ఎన్నికల ప్రచారంలో భాగంగా పల్నాడు జిల్లా పెదకూరపాడు నియోజకవర్గం క్రోసూరు పట్టణంలో శుక్రవారం ఏర్పాటుచేసిన బహిరంగసభలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాల్గొన్నారు. పెత్తందారులకు కొమ్ముకాసి పేదల ఆశలను వమ్ముచేసిన బాబుపై పంచ్ డైలాగులతో జగనన్న విరుచుకుపడుతున్న తీరుకు పల్నాడు ప్రజలు ఫిదా అయిపోయారు. నువ్వే మా నమ్మకం ... మళ్లీ నువ్వే రావాలి జగన్ అంటూ నినదించారు. క్రోసూరు సీఎం జగనన్న సభ గ్రాండ్ సక్సెస్ అయ్యింది. సీఎం బహిరంగసభలో మంత్రి అంబటి రాంబాబు, ప్రభుత్వ విప్ పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, ఎంపీ అభ్యర్థి అనిల్‌కుమార్ యాదవ్, ఎమ్మెల్యే అభ్యర్థి నంబూరు శంకరరావు, గుంటూరు పార్లమెంట్ అభ్యర్థి కిలారి వెంకట రోశయ్య, గుంటూరు ఈస్ట్ ఎమ్మెల్యే అభ్యర్థి నూరి ఫాతిమా, గుంటూరు పశ్చిమ ఎమ్మెల్యే మద్దాళి గిరిధర్ తదితరులు పాల్గొన్నారు.

మీ భవిష్యత్తు నిర్ణయించే ఎన్నికలు

మరో 10 రోజుల్లో జరిగే కురుక్షేత్ర యుద్ధం కేవలం ఎమ్మెల్యే, ఎంపీలను ఎన్నుకొనే ఎన్నికలు కాదని, మీరు వేసే ఓటు మీ భవిష్యత్తును నిర్ణయిస్తుందని సీఎం జగన్ వ్యాఖ్యానించారు. ఈ ఎన్నికలలో జగన్‌కు ఓటు వేస్తే పథకాలన్నీ కొనసాగింపు, పొరపాటున చంద్రబాబుకు ఓటు వేస్తే పథకాలన్నీ ముగింపేనన్నారు. దీనికి ఫ్యాన్ గుర్తుకే మళ్లీ ఓటేస్తామని ప్రజలు స్పందించారు. ఈ 59 నెలల్లో లంచాలు, వివక్షలేని పాలన అందించామని, ఒక్కసారి ఆలోచన చేసి మంచి జరిగితేనే ఓటు వేయాలని సీఎం జగన్ కోరారు. చంద్రబాబు మేనిఫెస్టో మోసాల పుట్ట అని సీఎం పేర్కొన్నారు. 2014లో ఏం చెప్పాడు, 2014 నుంచి 2019 మధ్య ఎంతటి మోసపూరితమైన పాలన అందించాడో ఒకసారి గుర్తు చేసుకోవాలన్నారు. 2014 మేనిఫెస్టోను చూపించి అందులో రాసిన హామీలు అమలయ్యాయా అని ప్రశ్నించారు.



నరసరావుపేట ఎంపీ అభ్యర్థి అనిల్‌కుమార్ యాదవ్‌ను పరిచయం చేస్తున్న సీఎం వైఎస్ జగన్



ఎమ్మెల్యే అభ్యర్థి నంబూరు శంకరరావును పరిచయం చేస్తున్న సీఎం

సిద్ధమా...

సీఎం వైఎస్ జగన్ బహిరంగసభ వద్దకు చేరుకోగానే జగన్నినాదంతో ఆ ప్రాంతం మారుమోగింది. సీఎం ప్రసంగిస్తున్నంత సేపు నాయకులు, అభిమానులు ఉత్సాహంగా కేరింతలు కొట్టారు. ప్రసంగంలో సీఎం సిద్ధమా.. అనే పిలుపునకు సభికులంతా పిడికిలి బిగించి మేమంతా సిద్ధం అంటూ గట్టిగా నినాదాలు చేశారు. చంద్రబాబు మోసాలను ఎండగడుతూ జగన్ ప్రసంగిస్తున్న సమయంలో గొంతు కలిపి బాబుకు వ్యతిరేకంగా నినదించారు.



మేమంతా సిద్ధం.. సీఎం వైఎస్ జగన్ ప్రసంగానికి చేతులెత్తి ఆమోదం తెలుపుతున్న జనం



ఫ్యాన్ గుర్తు చూపుతున్న సీఎం వైఎస్ జగన్



ఎండ తాకిడికి హెల్మెట్ ధరించిన మహిళ



జగన్‌ను చూసేందుకు ఉత్సాహపడుతున్న చిన్నారి

శంకరరావు, అనిల్‌లను ఆదరించండి

- నంబూరు శంకరరావు అన్న మంచివాడు మంచి చేయాలనే ఉద్దేశంతో ఉన్నవాడని సీఎం జగన్ అన్నారు. ప్రజలకు సేవ చేయడంలో ఓ రెండడుగులు ముందుంటాడన్నారు. తనపై కొంతమంది కావాలనే తప్పుడు ప్రచారం చేస్తున్నారని, నా టికెట్ ప్రకటించమని అన్న నన్ను కలసి కోరాడని చెప్పారు. ఆయనను గెలిపిస్తే పెదకూరపాడు ప్రజలకు మరింత మేలు చేస్తాడన్నారు. శంకరరావును మరోసారి ఆశీర్వదించమని సీఎం కోరారు.
- అనిల్ నా తమ్ముడు, యువకుడు, ఉత్సాహవంతుడు మంచి చేయడానికి ముందుకు వచ్చాడు. మీ చల్లని దీవెనలు, ఆశీస్సులు అనిల్‌పై ఉంచాలని సవినయంగా కోరుతున్నానన్నారు.



మాట ఇస్తే తప్పని మొనగాడు జగనన్న...

మంత్రి అంబటి రాంబాబు



మాట ఇస్తే తప్పని మొనగాడు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహరెడ్డి అయితే, మాట ఇస్తే మోసం చేసే మోసగాడు చంద్రబాబు నాయుడు. ఐదేళ్ల సుభిక్ష పాలన అందించిన మహోన్నతమైన వ్యక్తి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి. రాజకీయాల్లోకి వచ్చిన రోజు నుంచి ఈ రోజు వరకు మేనిఫెస్టోలో చెప్పిన విషయాలను అమలు చేయని దుర్మార్గుడు చంద్రబాబు. గతంలో రైతు రుణమాఫీ అని చెప్పాడు చేశాడా...? నిరుద్యోగ భృతి అన్నాడు ఇచ్చాడా...? ఒక్కటంటే ఒక్కటి చేయలేదు. ఇలాంటి వ్యక్తికి ఓటు వేసేందుకు మనకు వేలు వస్తుందా..? ఉమ్మడి మేనిఫెస్టోలో ఒక పార్టీ కనీసం చేయి కూడా వేయలేదు. శంకరరావు కనీవిని ఎరుగని రీతిలో పెదకూరపాడు ప్రజలు ఓటు వేసి గెలిపిస్తారు. ఉమ్మడి అభ్యర్థి వచ్చిన దారిలో తిరిగి గుంటూరు వెళ్తారు. నంబూరు కుటుంబానికి చేతికి ఎముక లేదు. పేదలకు సేవ చేయాలనే భావన ఉన్న వ్యక్తి శంకరరావు. రెండు ఓట్లు ఫ్యాను గుర్తుపై వేయండి. ఉమ్మడి పార్టీ పార్లమెంట్ సభ్యులు నిన్నటి వరకు మన పార్టీలో ఉండి నేడు తుక్కు సైకిల్ ఎక్కారు. కానీ మోసం చేసిన వారిని ప్రజలు తుక్కు తూక్కుగా ఓడిస్తారు. ఎంపీ అభ్యర్థి అనిల్‌కుమార్ యాదవ్‌కు ఓటు వేసి గెలిపించాలి.

అభివృద్ధి చూసి ఓటు వేయండి...

ఎమ్మెల్యే అభ్యర్థి నంబూరు శంకరరావు

2019కు ముందు పెదకూరపాడు నియోజకవర్గం అభివృద్ధికి నోచుకోలేదు. గత ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు అమరావతి –బెల్లంకొండ రోడ్డు వేస్తున్నాం. నియోజకవర్గ రూపురేఖలు మార్చేందుకు పులిచింతలపై బ్రిడ్జి నిర్మిస్తున్నాం. పెద్ద మద్దూరు వద్ద బ్రిడ్జి నిర్మిస్తున్నాను. అన్ని గ్రామాలకు రోడ్లు వేశాను. సీఎం జగన్‌మోహన్‌రెడ్డి సహకారంతోనే ఇంత అభివృద్ధి చేయగలిగాను. ఆసుపత్రులు, పాఠశాలలు, కమ్యూనిటీ హాల్, దేవాలయాలు అభివృద్ధి చేశాను. రాబోయే రోజుల్లో పెదకూరపాడు నియోజకవర్గంలోని పెదకూరపాడు, తాళ్లచెరువు, మండేపూడి, పీసపాడు ఎత్తిపోతల పథకాలు ఏర్పాటు చేస్తాను. పులిచింతల బ్యాక్ వాటర్ నుంచి ఈ ఎత్తిపోతల పథకాలు నిర్మించి నియోజకవర్గ ప్రజలకు తాగు, సాగునీరు ఇబ్బందులు లేకుండా చేస్తాను. నియోజకవర్గంలోని యువతకు ఉపాధి కల్పించేందుకు చిన్న తరహా పరిశ్రమలు ఏర్పాటు చేస్తా. చంద్రబాబు నాయుడుకు ఓటు వేస్తే ప్రభుత్వ పథకాలు పోతాయి. ఇంత అభిమానం చూపిన నియోజకవర్గ ప్రజలకు కృతజ్ఞతలు.

క్లుప్తంగా

19న టెన్త్ నూతన పాఠ్య పుస్తకాలపై శిక్షణ

గుంటూరు ఎడ్యుకేషన్: పదో తరగతి నూతన పాఠ్యాంశాలపై జనవిజ్ఞానవేదిక ఆధ్వర్యంలో ఈనెల 19న ఉపాధ్యాయులకు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు ఎమ్మెల్సీ కేఎస్ లక్ష్మణరావు తెలిపారు. శుక్రవారం బ్రాడీపేటలోని యూటీఎఫ్ జిల్లా కార్యాలయంలో శిక్షణ తరగతులకు సంబంధించిన పోస్టర్ శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ లక్ష్మణరావు మాట్లాడుతూ లాం లోని చలపతి ఇంజినీరింగ్ కళాశాలలో ఫిజికల్ సైన్స్, బయాలాజికల్ సైన్స్, సోషల్ స్టడీస్‌పై నిష్ణాతులైన ఉపాధ్యాయులతో కల్పించే శిక్షణ కార్యక్రమానికి ఉపాధ్యాయులందరూ పాల్గొన వచ్చునని అన్నారు. శిక్షణ కార్యక్రమంలో పాల్గొనే ఉపాధ్యాయులు వారి పేరు, పాఠశాల పేరు, సబ్జెక్టు, ఫోన్ నంబరు వివరాలను 83099 65083, 99480 15701, 97035 79996 నంబర్లకు వాట్సప్ ద్వారా పంపాలని సూచించారు. కార్యక్రమంలో జనవిజ్ఞానవేదిక జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు టి.జాన్‌బాబు, బి.ప్రసాద్, ఫణికుమార్, చావా శ్రీనివాస్, జి.వెంకటరావు, ఎన్.వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

యార్డులో 65,876 బస్తాల మిర్చి విక్రయం

కొరిటిపాడు(గుంటూరు): గుంటూరు మార్కెట్ యార్డుకు శుక్రవారం 50,957 మిర్చి బస్తాలు రాగా, గత నిల్వలతో కలిపి ఈ–నామ్ విధానం ద్వారా 65,876 బస్తాలు అమ్మకాలు జరిగాయి. నాన్ ఏసీ కామన్ రకం 334, నంబర్–5, 273, 341, 4884, సూపర్–10 రకాల మిర్చి సగటు ధర రూ.8,500 నుంచి రూ.18,500 వరకు పలికింది. నాన్ ఏసీ ప్రత్యేక రకం తేజ, బాడిగ, దేవనూరు డీలక్స్ రకాల మిర్చి సగటు ధర రూ.8,000 నుంచి 20,000 వరకు లభించింది. తాలు రకం మిర్చికి రూ.5,000 నుంచి రూ.11,000 వరకు ధర పలికింది. అమ్మకాలు ముగిసే సమయానికి యార్డులో ఇంకా 48,249 బస్తాల మిర్చి నిల్వ ఉన్నట్లు యార్డు ఇన్‌చార్జి కార్యదర్శి కాకుమాను శ్రీనివాసరావు తెలిపారు.

జిల్లా జైలులో ములాకత్ వేళల్లో మార్పు

నగరంపాలెం: వేసవి వేడిగాడ్పుల దృష్ట్యా జైళ్ల శాఖ ప్రధాన కార్యాలయం ఉత్తర్వులు మేరకు గుంటూరు జిల్లా జైలులో ఇంటర్వ్యూ(ములాకత్) వేళల్లో మార్పులు చేసినట్లు జిల్లా జైలు సూపరింటెండెంట్ కె.రఘు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. సందర్శకుల, ఖైదీల సౌలభ్యం శ్రేయస్సు దృష్ట్యా ఇంటర్వ్యూ(ములాకత్)లో తీసుకొచ్చిన మార్పులు తక్షణమే అమలులోకి వస్తాయని ఆయన పేర్కొన్నారు. కొత్త ఇంటర్వ్యూ (ములాకత్) వేళలు ఉదయం సెషన్ 8 గంటల నుంచి 11 గంటల వరకు, మధ్యాహ్నం సెషన్ సాయంత్రం 4 గంటల నుంచి 5 గంటల వరకు ఉంటుందని తెలిపారు. ఈ సవరించిన వేళలు వచ్చే నెల 15 వరకు ఉంటుందని, సందర్శకులు సహకరించాలని సూపరింటెండెంట్ కోరారు.

మళ్లీ సీఎంగా వైఎస్ జగనే

- ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి
- టీడీపీ నాయకుడు యర్రంశెట్టి వేణు కుటుంబం వైఎస్సార్ సీపీలో చేరిక



వైఎస్సార్ సీపీలో చేరిన వారితో ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి, ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి, ప్రత్తిపాడు ఎమ్మెల్యే అభ్యర్థి బలసాని కిరణ్‌కుమార్, యార్డు డైరెక్టర్ వెంకటేశ్వర్లు

గుంటూరు రూరల్: మళ్లీ ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కాబోతున్నారని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం తాడేపల్లిలోని ఆయన కార్యాలయంలో గుంటూరు రూరల్ మండలం టీడీపీ మండల స్థాయి నాయకుడు గోరంట్ల మాజీ సర్పంచి యర్రంశెట్టి వేణుగోపాల్ తనయులు యర్రంశెట్టి విజయ్, పాలపాటి సాయి, మణి, పవన్‌లు సజ్జల సమక్షంలో వైఎస్సార్ సీపీలో చేరారు. పార్టీలో చేరిన వారికి పార్టీ కండువాలను కప్పి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రజలంతా మళ్లీ ముఖ్యమంత్రిగా వైఎస్ జగనే రావాలని కోరుకుంటున్నారని చెప్పారు. జగనన్న సంక్షేమ పథకాలు ప్రతి కుటుంబాన్ని ఆర్థికంగా అభివృద్ధి చేశాయని చెప్పారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమం, అభివృద్ధిని ప్రజలు కోరుకుంటున్నారని చెప్పారు. మే 13వ తేదీన నిర్వహించనున్న సార్వత్రిక ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటువేసి వైఎస్సార్ సీపీని అఖండ మెజారిటీతో గెలిపించాలని కోరారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమ పాలన, అభివృద్ధిని మెచ్చి వైఎస్సార్ సీపీలోకి ప్రజలంతా వలస బాట పడుతున్నారని వివరించారు. చంద్రబాబు, దత్త పుత్రుడు పవన్ కేవలం ప్రజలను మోసం చేసేందుకు కూటమి పేరుతో పేదలను అణగదొక్కేందుకు కుట్రలు పన్నుతున్నారని ఆరోపించారు. కూటమిని ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని ప్రజలంతా ముక్త కంఠంతో వైఎస్ జగనే మరలా ముఖ్యమంత్రిగా కావాలని కోరుకుంటున్నారన్నారని వివరించారు. కార్యక్రమంలో ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి, ప్రత్తిపాడు నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి బలసాని కిరణ్‌కుమార్, మిర్చి యార్డు డైరెక్టర్ బి.వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

చంద్రబాబు చీకటి పాలన ప్రజలకు ఇంకా గుర్తే..

- రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి విడదల రజిని
- వైఎస్సార్ సీపీలోచేరిన రెల్లి అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు ముత్యం, జనసేన రెల్లి సెల్ మహిళ అధ్యక్షురాలు సరస్వతి, కాంగ్రెస్ పార్టీ నేతలు



పార్టీలో చేరిన వారితో మంత్రి విడదల రజిని, ఎమ్మెల్యే గిరిధర్

పట్నంబజారు: చంద్రబాబునాయుడు చీకటి పరిపాలన ఇప్పటికీ ప్రజలకు గుర్తుందని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి, వైఎస్సార్ సీపీ గుంటూరు పశ్చిమ అసెంబ్లీ అభ్యర్థి విడదల రజిని తెలిపారు. స్థానిక శ్యామలానగర్‌లోని ఆమె నివాసంలో శుక్రవారం 800 మందికిపైగా టీడీపీ, జనసేన, బీజేపీ నుంచి వైఎస్సార్ సీపీలో చేరారు. ఈ సందర్భంగా మంత్రి విడదల రజిని మాట్లాడుతూ వృద్ధులంటే చంద్రబాబునాయుడికి ఇష్టం ఉండదని, వారికి పింఛన్ల విషయంలో మొదటి నుంచి మోసం చేస్తూ వచ్చిన నీచ చరిత్ర చంద్రబాబుదేనని దుయ్యబట్టారు. గుంటూరు పశ్చిమలో వార్ వన్ సైడేనని చెప్పారు.

దుంపా కరుణశ్రీ ఆధ్వర్యంలో

బీజేపీ గుంటూరు పార్లమెంటు మాజీ అధ్యక్షురాలు దుంపా కరుణశ్రీ ఆధ్వర్యంలో వంద మంది బీజేపీ, జనసేన కార్యకర్తలు వైఎస్సార్ సీపీలో చేరారు. బీజేఎంఎం మాజీ జనరల్ సెక్రటరీ కె.దేవి, బీజేఎంఎం మాజీ కోశాధికారి కె.రామశేషమ్మ, బీజేపీ సీనియర్ నాయకులు ఎం.సరస్వతి, విజయలక్ష్మి, మంగమ్మ, కల్యాణి, యువమోర్చా గుంటూరు నగర మాజీ ఉపాధ్యక్షుడు డి.గౌతమ్, జనసేన కార్యకర్తలు నవీన్, సూర్య, వెంకీ, గణేష్, బీజేపీ గుంటూరు పశ్చిమ నియోజకవర్గ మూడో మండల ఉపాధ్యక్షుడు రంగయ్య వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీలో చేరారు.

18వ డివిజన్ నుంచి..

18వ డివిజన్ కార్పొరేటర్ నిమ్మల వెంకట రమణ ఆధ్వర్యంలో అడపా బజారు, ఆర్.అగ్రహారం ప్రాంతాలకు చెందిన 25 మంది యువకులు జనసేన నుంచి వైఎస్సార్‌సీపీలో చేరారు. వీరంతా మంత్రి నివాసానికి చేరుకుని పార్టీ కండువాలు కప్పుకున్నారు. పార్టీలో చేరిన వారిలో ఇ.వెంకట స్వరూప్ కుమార్, కన్నా శేషు, గండు నాగు, సాయికుమార్, కల్యాణం శ్రీకాంత్, నాని, వెంకటేష్ చౌదరి, షేక్ సైఫ్, శేఖర్ రెడ్డి, వెంకటేష్, మణికంఠ, అఖిల్ కృష్ణ, శ్రీనివాస్, కొండపల్లి మోహన్, వంశీ, శరత్, పసుపులేటి శ్రీనివాసరావు, ఆదినారాయణ ఉన్నారు. 29వ డివిజన్ కార్పొరేటర్ రోషన్ ఆధ్వర్యంలో వైఎస్సార్ సీపీలోకి టీడీపీ నుంచి చేరికలు జరిగాయి. ఆ పార్టీ సీనియర్ నాయకులు షేక్ జానీ, యలవర్తి శ్రీనివాస్, యాపర్తి కిషోర్, కె.నటరాజ్ పార్టీలో చేరారు.

గులాం రసూల్ ఆధ్వర్యంలో..

వైఎస్సార్ సీపీ నాయకుడు, పార్టీ నరసరావుపేట అసెంబ్లీ ఎన్నికల పరిశీలకుడు గులాం రసూల్ ఆధ్వర్యంలో జనసేన నుంచి ఏకంగా 500 మంది కిపైగా వైఎస్సార్ సీపీలో చేరారు. రెల్లిస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు ముత్యం, జనసేన పార్టీ రెల్లిస్ విభాగం గుంటూరు నగర మహిళా అధ్యక్షురాలు సరస్వతి పార్టీలో చేరారు. 500 మందికి పైగా జనసేన కార్యకర్తలు వైఎస్సార్ సీపీలో చేరారు. కాంగ్రెస్ పార్టీ నుంచి పార్టీ సోషల్ మీడియా రాష్ట్ర కన్వీనర్ మొహ్మద్ అలీ తదితరులు వైఎస్సార్‌సీపీలో చేరారు. అలీ ఆధ్వర్యంలో 50 మంది వైఎస్సార్ సీపీలో చేరారు.

కార్పొరేటర్ గోపివాసు ఆధ్వర్యంలో..

33వ డివిజన్ కార్పొరేటర్ గోపివాసు ఆధ్వర్యంలో అమరావతి రోడ్డులోని పలు ప్రాంతాల నుంచి 200 మందికిపైగా యువత జనసేన నుంచి వైఎస్సార్ సీపీలో చేరారు.

• కేంద్ర మాజీ మంత్రి జేడీ శీలం రోడ్‌షో

బల్లికురవ: కేంద్ర మాజీ మంత్రి, కాంగ్రెస్ పార్టీ బాపట్ల ఎంపీ అభ్యర్థి జేడీ శీలం శుక్రవారం సాయంత్రం బల్లికురవ, అంబడిపూడి, కొమ్మినేనివారిపాలెం, కొణిదెన గ్రామాల్లో రోడ్ షో ద్వారా ప్రచారం చేపట్టారు. కాంగ్రెస్‌ను గెలిపించాలని అభ్యర్థించారు.

జిల్లాకు పలువురు జూనియర్ సివిల్ జడ్జిలు



మాట్లాడుతున్న జిల్లా జడ్జి పార్థసారథి

నగరంపాలెం: న్యాయమైన తీర్పులు ఇచ్చేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని జిల్లా జడ్జి పార్థసారథి కోరారు. ఇటీవల బదిలీపై జిల్లాకు వచ్చిన ఒకటో అదనపు జిల్లా జడ్జి చక్రపాణి, నలుగురు జూనియర్ సివిల్ జడ్జిలు ఫాతిమా, నాగలక్ష్మి, దీప్తి, లతను పరిచయ కార్యక్రమం శుక్రవారం జిల్లా కోర్టు ఆవరణలోని గుంటూరు బార్ అసోసియేషన్ హాల్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా జడ్జి మాట్లాడుతూ న్యాయవ్యవస్థకు మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకువచ్చే క్రమంలో అందరూ భాగస్వాములు కావాలని అన్నారు. సమావేశానికి అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు కాసు వెంకటరెడ్డి అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో బార్ కౌన్సిల్ సభ్యులు వట్టిజోన్నల బ్రహ్మారెడ్డి, న్యాయవాదులు ఆర్‌కెఎస్‌ఎం.మూర్తి, కె.సత్యనారాయణ, బి.శ్రీను, సురేష్ పాల్గొన్నారు. ఒకటో అదనపు జిల్లా జడ్జిగా ఉద్యోగ విరమణ పొందిన రాజగోపాలరావుని జిల్లా కోర్టులోని బార్ అసోసియేషన్ హాల్‌లో సత్కరించారు. ఆయన సేవలను పలువురు వక్తలు కొనియాడారు.

పేదలకు సంక్షేమం ఘనత సీఎం వైఎస్ జగన్‌దే

- మాజీ మంత్రి, వైఎస్సార్ సీపీ రాష్ట్ర నాయకుడు రావెల కిషోర్‌బాబు
- వెంగళాయపాలెం, పెదపలకలూరులో ఎన్నికల ప్రచారం



ఎన్నికల ప్రచారం చేస్తున్న మాజీ మంత్రి, వైఎస్సార్ సీపీ నాయకుడు రావెల కిషోర్‌బాబు

గుంటూరు రూరల్: పేదలను ఆదుకుని వారి కుటుంబాల్లో వెలుగులు నింపిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని మాజీ మంత్రి, వైఎస్సార్ సీపీ రాష్ట్ర నాయకుడు రావెల కిషోర్‌బాబు తెలిపారు. శుక్రవారం మండలంలోని వెంగళాయపాలెం, పెదపలకలూరు గ్రామాల్లో ఎమ్మెల్యే అభ్యర్థి బలసాని కిరణ్‌కుమార్ తరపున ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ ఆశయాల సాధన దిశగా కృషి చేసిన ఏకైక సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని తెలిపారు. మరోసారి ఆయనను ముఖ్యమంత్రిని చేసుకోవాలని పిలుపునిచ్చారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో ఈనెల 13వ తేదీన ఫ్యాన్ గుర్తుకు ఓటువేసి బలసాని కిరణ్‌కుమార్‌ను ఎమ్మెల్యేగా, కిలారి వెంకటరోశయ్యను ఎంపీగా గెలిపించాలని కోరారు. ఇంటింటికి తిరిగి జగన్న చేసిన మేలును ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ రాష్ట్ర కార్యదర్శి కొలకలూరి కోటేశ్వరరావు, కార్పొరేటర్ ఏరువ సాంబిరెడ్డి, ట్రేడ్ యూనియన్ జిల్లా నాయకుడు ఆవుల సుందర్‌రెడ్డి, వైఎస్సార్ సీపీ జిల్లా నాయకుడు దుగ్గెంపూడి బాలఅంజిరెడ్డి, శ్రీనివాసరెడ్డి, ఓంకార్ నాగేశ్వరరావు, పిల్ల నాగేశ్వరరావు, శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.

నేడు తెనాలిలో దర్శకుల దినోత్సవం

తెనాలి: ఆంధ్ర రాష్ట్రానికి చెందిన తొమ్మిది మంది సినీ దర్శకులు తొలిసారిగా తెనాలిలో ఒకే వేదికపైకి వస్తున్నారని మూవీ ఆర్టిస్ట్స్ అసోసియేషన్(మా–ఏపీ) వ్యవస్థాపకుడు, సినీదర్శకుడు దిలీప్‌రాజా తెలిపారు. స్థానిక రత్న ఫార్చ్యూన్ కల్యాణమండపంలో ఉదయం 11 గంటలకు నిర్వహించనున్న సినీదర్శకుల దినోత్సవంలో వీరంతా పాల్గొంటారని, మరో ముగ్గురు వర్ధమాన హీరోయిన్లు హాజరవుతున్నట్టు శుక్రవారం సాయంత్రం చెప్పారు. జాతీయ అవార్డుగ్రహీత, అంకురం, మౌనం, శ్రీకారం చిత్రాల దర్శకుడు సి.ఉమామహేశ్వరరావుకు దర్శకరత్న దాసరి నారాయణరావు స్మారక పురస్కారం అందజేస్తున్నట్లు వెల్లడించారు. దాసరి శిష్యుడు, తర్వాత 40 చిత్రాలకు దర్శకత్వం వహించి రాష్ట్ర ప్రభుత్వ ఉత్తమ దర్శకుడు అవార్డు అందుకున్న భరత్ పారేపల్లిని కూడా దాసరి పురస్కారంతో సత్కరించనున్నట్లు వివరించారు. సూపర్‌స్టార్ కృష్ణ పురస్కారాన్ని దర్శకుడు బోయపాటి కామేశ్వరరావుకు ప్రదానం చేయనున్నట్లు పేర్కొన్నారు. దర్శకుల దినోత్సవం రోజున ఏపీకి చెందిన మరికొందరు దర్శకులను సత్కరిస్తున్నట్లు చెప్పారు.

వైఎస్సార్ సీపీలో యువకుల చేరిక



వైఎస్సార్ సీపీలో చేరిన టీడీపీ, జనసేన యువకులతో ఎంపీ అయోధ్యరామిరెడ్డి

పెదకాకాని: గతంలో ఎన్నడూ లేని విధంగా యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించిన ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతోందని రాజ్యసభ సభ్యుడు, వైఎస్సార్ సీపీ రీజనల్ కోఆర్డినేటర్ ఆళ్ల అయోధ్య రామిరెడ్డి పేర్కొన్నారు. పెదకాకాని మండల సేవాదళ్ అధ్యక్షుడు ముడియాల మల్లికార్జునరెడ్డి, సచివాలయం 2 కన్వీనర్ కోటిపల్లి విజయ్, వైఎస్సార్ సీపీ నేతలు కరీం, సుంకర నర్సిరెడ్డి ఆధ్వర్యంలో టీడీపీ, జనసేన పార్టీలకు చెందిన 15 మంది యువకులు శుక్రవారం వైఎస్సార్ సీపీలో చేరారు. వారికి అయోధ్య రామిరెడ్డి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా రాజ్యసభ సభ్యుడు ఆళ్ల అయోధ్యరామిరెడ్డి మాట్లాడుతూ ముస్లింల 4 శాతం రిజర్వేషన్‌ను రద్దు చేస్తామని బహిరంగంగా చెబుతున్న బీజేపీకి మద్దతు తెలిపిన టీడీపీ, జనసేన పార్టీలకు తగిన గుణపాఠం చెప్పాలని పిలుపునిచ్చారు. వైఎస్సార్ సీపీ గెలుపునకు సైనికుల్లా పనిచేయాలని కోరారు. పార్టీలో చేరిన వారిలో అమీర్, రహీం, నాగూర్, సెల్వరాజ్, దేవరాజ్, అనంత్, వెంకట్, మణికంఠ, మహబూబ్ జానీ, జోజి బాబు, ప్రమోద్, మస్తాన్ ఉన్నారు.

భవిష్యత్ కోసం వైఎస్సార్ సీపీని ఆశీర్వదించండి

- వైఎస్సార్ సీపీ లోక్‌సభ అభ్యర్థి కిలారి వెంకట రోశయ్య
- తాడేపల్లిలో ఎన్నికల ప్రచారం
- హాజరైన ఎమ్మెల్యే ఆర్కే, అసెంబ్లీ అభ్యర్థి లావణ్య

తాడేపల్లిరూరల్: పిల్లల భవిష్యత్ కోసం ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సారథ్యంలో వైఎస్సార్ సీపీని ఆశీర్వదించాలని గుంటూరు లోక్‌సభ అభ్యర్థి కిలారి వెంకట రోశయ్య పేర్కొన్నారు. శుక్రవారం రాత్రి తాడేపల్లి రూరల్ పరిధిలోని కొలనుకొండ, వడ్డేశ్వరంలో ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి(ఆర్కే), మంగళగిరి ఎమ్మెల్యే అభ్యర్థి మురుగుడు లావణ్య, ఆప్కో మాజీ చైర్మన్ గంజి చిరంజీవి, మాజీ ఎమ్మెల్యే కాండ్రు కమలతో కలసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. జేసీఎస్ నియోజకవర్గ కన్వీనర్ మున్నంగి వివేకానందరెడ్డి, తాడేపల్లి రూరల్ అధ్యక్షుడు అమరా నాగయ్య, పార్టీ కొలనుకొండ అధ్యక్షులు నూతక్కి శ్రీను, పార్టీ కుంచనపల్లి అధ్యక్షులు మిరియాల రాంబాబు ఆధ్వర్యంలో ఎన్నిక ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. వీరి రాకను పురస్కరించుకుని కొలనుకొండ, కుంచనపల్లి ప్రజలు, మహిళలు అడుగడుగునా హారతులు ఇస్తూ ఘన స్వాగతం పలికారు. కార్యక్రమంలో కొలనుకొండ నుంచి గొడ్డిపాటి వెంకటేశ్వరరావు, సికాపాల్, బాణావత్ సాంబయ్య, జోజి శ్రీనివాసరావు, రమణారావు, సాంబశివరావు, శివారెడ్డి, రాజశేఖరరెడ్డి, వివేక్, అబ్బూరు నాగేశ్వరరావు, కుంచనపల్లి నుంచి దొంతిరెడ్డి తిరుమలరెడ్డి, నల్లపు డేవిడ్, పార్టీ అధ్యక్షులు మిరియాల రాంబాబు, బూత్ కన్వీనర్లు, వైఎస్సార్‌సీపీ నాయకులు కూరపాటి సాంబిరెడ్డి, బిరుదుగడ్డ చిలకయ్య, బిరుదుగడ్డ విజయేంద్రరావు, తమ్మిశెట్టి శివనాగేశ్వరరావు, తాడిశెట్టి సుబ్రహ్మణ్యం, బుల్లా బుల్లయ్య పాల్గొన్నారు.

జగనన్నను మళ్లీ సీఎంగా చేసేందుకు ప్రజలు సిద్ధం

ఎమ్మెల్యే మేకతోటి సుచరిత



ఎన్నికల ప్రచార రథంపై నుంచి ఓటర్లకు అభివాదం చేస్తున్న ఎమ్మెల్యే మేకతోటి సుచరిత

గరికపాడు(తాడికొండ): కులమతాలకతీతంగా అందరికీ సంక్షేమం, అభివృద్ధిని అందించిన జగనన్నను మళ్లీ సీఎంను చేసుకునేందుకు ప్రజలు సిద్ధం ఉన్నట్లు ఎమ్మెల్యే, తాడికొండ అసెంబ్లీ అభ్యర్థి మేకతోటి సుచరిత పేర్కొన్నారు. తాడికొండ మండలం గరికపాడు, ఫణిదరం దామరపల్లి, బండారుపల్లి గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి ఓటర్లను ఓటు వేయాలని అభ్యర్థించారు. ఆమె మాట్లాడుతూ దేశంలో ఏ ముఖ్యమంత్రి అమలు చేయని సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అమలు చేసిన ఘనత వైఎస్ జగన్‌కే దక్కుతోందని చెప్పారు. ఏపీలో ప్రజలు తనను నమ్మడం లేదని గ్రహించిన చంద్రబాబు కూటమి పేరుతో తన బినామీలను బీజేపీలోకి పంపి, పవన్ కళ్యాణ్‌ను అడ్డు పెట్టుకొని ఓట్లు పొందాలని చూస్తున్నారని, పేదలకు ఒక్క మంచి చేయని బాబుకు ప్రజలు ఓట్లు వేయరని తెలుసుకొని మసలుకుంటే మంచిదన్నారు. నవరత్నాల పథకాల ద్వారా అర్హత ఉండి మాకు లబ్ధి జరగలేదని చెప్పేవారు ఒక్కరూ రాష్ట్రంలో లేరంటే గత 5 సంవత్సరాల జనరంజక పాలన గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదన్నారు. గ్రామాల్లో ప్రచారం నిమిత్తం వెళుతున్న తమకు ప్రజల నుంచి వస్తున్న ఆదరణ చూసి జగనన్న మళ్లీ ప్రభంజన విజయంతో సీఎం కావడం తథ్యమనేది స్పష్టమవుతుందన్నారు. మే 13న జరిగే ఎన్నికల్లో ఎమ్మెల్యేగా తనను, ఎంపీగా కిలారి వెంకట రోశయ్యను ఫ్యాను గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు బొర్రా వెంకటేశ్వర రెడ్డి, కొప్పుల శేషగిరిరావు, దామరపల్లి, బండారుపల్లి గ్రామాల సర్పంచ్‌లు నల్లిబోయిన సరస్వతి, ముప్పాళ్ళ మనోహర్, ఆయా గ్రామాల వివిధ విభాగాల నాయకులు గడ్డం మురారి, దాసరి చెన్నకేశవులు, వేముల పవన్, మొక్కపాటి సాంబశివరావు, గరికపాటి కిషోర్, పులిపాటి మోహన్ రెడ్డి, మాణిక్యాల శివయ్య, తిరుపతి వెంకయ్య, రత్తయ్య, కోటేశ్వరరావు, దాసు, నల్లిబోయిన శ్రీనివాసరావు, దాసరి శ్రీనివాసరావు, జలగం యలమంద, ఖాజా సాంబిరెడ్డి, వెంకట నాగేశ్వరరావు, తాడిబోయిన పవన్ యాదవ్, బొల్లెద్దుల శివాజీ, ఛాగంటి నాగేశ్వరరావు, ఆరేపల్లి జోజి పాల్గొన్నారు.

పింఛను కోసం వృద్ధుల అగచాట్లు





నిలబడలేక నీరసించి బ్యాంకులోనే కింద కూర్చుండిపోయిన వృద్ధులు





ప్రత్తిపాడు మండలం రావిపాటివారిపాలెం గ్రామానికి చెందిన అతడి వృద్ధాప్య పింఛను ప్రత్తిపాడులోని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో జమ అయింది. గత కొన్నేళ్లుగా ఇతను బ్యాంకు ఖాతాను వినియోగించకపోవడంతో అకౌంట్ వినియోగంలో సమస్యలు తలెత్తాయి. పింఛను కోసం ఒకటో తేదీన బ్యాంకుకు వెళ్లిన మాణిక్యరావుకు సిబ్బంది కొన్ని పత్రాలు తీసుకొచ్చి ఇవ్వాలని సూచించారు. దీంతో అతను మూడు రోజులుగా బ్యాంకు చుట్టూ తిరుగుతున్నాడు. జిరాక్సులకు, ఆటోలకు, ఇతర ఖర్చులకుగాను ఇప్పటి వరకు అతడికి సుమారు రెండువందల యాభై వరకు ఖర్చులు అయ్యాయట. కానీ చేతికి మాత్రం పింఛను అందలేదు. నీరసించి ఇదిగో ఇలా బ్యాంకు పక్కన ఖాళీ జాగాలో ఇలా కింద చతికిలబడిపోయి సేదతీరుతున్నాడు. ఈ పరిస్థితి ఇతనొక్కడిదే కాదు. ఎందరో అభాగ్యులది. మరెందరో పండుటాకులది.

బ్యాలెట్ బాక్స్ ఇంటికొచ్చే..



గరికపాడులో ఓటు వేసి చూపుడు వేలును చూపిస్తున్న పీడబ్ల్యూడీ ఓటరు



గుంటూరు వెస్ట్ మండలంలో బ్యాలెట్ బాక్సులో తన పోస్టల్ బ్యాలెట్‌ను వేస్తున్న వృద్ధురాలు

ప్రత్తిపాడు: గుంటూరు జిల్లాలో హోం ఓటింగ్ ప్రక్రియ శుక్రవారం ప్రారంభమైంది. ఫారం–12 డీ ద్వారా హో ఓటింగ్‌కు దరఖాస్తు చేసుకున్న ఓటర్ల ఇంటి తలుపును ఎన్నికల యంత్రాంగం తట్టింది. ఇప్పటి వరకు ఎన్నికల విధుల్లో ఉన్న వారికి మాత్రమే కల్పించే పోస్టల్ బ్యాలెట్ అవకాశాన్ని ఈ దఫా కేంద్ర ఎన్నికల సంఘం హోం ఓటింగ్‌కూ కల్పించింది. దీంతో పీఓ, ఏపీఓ, పోలీసులతో కలసి ఎన్నికల అధికారులు 85 సంవత్సరాలు నిండిన వృద్ధులు, పీడబ్ల్యూడీ ఓటర్ల ఇళ్లకు వెళ్లి ఓటు హక్కు కల్పించారు. పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు వేసేలా అన్ని రకాల చర్యలు తీసుకున్నారు. ప్రత్తిపాడు నియోజకవర్గంలో తొలిరోజైన శుక్రవారం 195 మంది 85 ప్లస్ మరియు పీడబ్ల్యూడీ ఓటర్లు తమ ఓటు హక్కును హోం ఓటింగ్ ద్వారా వినియోగించుకున్నట్లు రిటర్నింగ్ అధికారి పి.శ్రీకర్ తెలిపారు.

సాక్షి క్లాసిఫైడ్స్

REAL ESTATE

HOUSE FOR SALE

■ గుంటూరు సిటీలో ఇళ్ల మధ్యలో శారాని రోడ్డు నందు బ్యాంక్‌లోన్‌తో ఉన్న 100 గజాలు నూతనంగా నిర్మించిన 3 అంతస్తులు నెలకి 25,000/-అద్దె వచ్చు భవనం అమ్మకం కు కలదు. 9292909090

SERVICES

GOLD FINANCE

■ బంగారం బ్యాంకులలో/ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్) ✆ 91699 22299

■ బంగారం బ్యాంకులలో ఇతర సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం అధిక ధరకు కొనబడును. (స్పాట్ క్యాష్) ✆ 88024 89999

HEALTH CARE

■ త్రాగుడు మాన్పించండి, త్రాగేవారికి తెలియకుండానే, అన్ని రకాల దీర్ఘకాలిక వ్యాధులకు కొట్టకల్ కేరళ మందులతో వైద్యం. సంప్ర॥ ✆ 9440870099

WANTED

■ రేపల్లె దగ్గరున్న భారత్ పెట్రోల్‌బంక్‌లో పనిచేయుటకు ఆసక్తి కలవారు కావలెను. చదువు, వయస్సు, అనుభవం ఇంత కావాలని నిబంధన లేదు. వసతి+ మంచి జీతం+శిక్షణ ఇవ్వబడును. 92461 64672

■ 10th, ఇంటర్, డిగ్రీ, B.Tech చదివి ఖాళీగా ఉంటున్నవారికి ఆఫీసులు, షోరూమ్‌లు, షాపింగ్ మాల్స్ Ltd కంపెనీల్లో మా సంస్థ ద్వారా ప్లేస్‌మెంట్స్ కలవు. ఓన్లీ ఆఫీస్ వర్క్. 99632 55441

■ బిజినెస్ మేనేజర్స్, ఎగ్జిక్యూటివ్స్ కావలెను. డిగ్రీ, తెలుగు, ఇంగ్లీష్ బాషలపై నైపుణ్యం, 3సం॥ల మార్కెటింగ్ రంగంలో అనుభవం, రెజ్యూములను hoadvtjobs@gmail.com కు పంపగలరు.

■ Wanted Office Executive: Skills Required, Good Computer Operating Skills (MS Office etc), Good Communication Skills, Good Profile Coardinating Skills, Must be of Leastagranvate. Share your resume at support@lingasaa.com Lingasaa Technologies Pvt. Ltd. Guntur

■ గుంటూరు చంద్రమౌళీనగర్, గోరంట్ల విద్యాసంస్థల నందు పనిచేయుటకు సెక్యూరిటీ గార్డులు వెంటనే కావలెను. ఫోన్: 8985250265, 6304407938

■ Intel High School Perecherla Wanted English, Telugu, Social Teachers to Teach 7th to 10th Classes in English Medium Salary Rs. 18000 to Rs. 25000 Contact: ✆ 99080 98073

■ Montessori schools GNT wanted teachers for KG to 10th all subjects IIT Academic incharges PET Fluency in English is must. 6305028254

■ శ్రీ కాంతి హోమ్‌కేర్ నందు పనిచేయుటకు ఆయాలు, కేర్‌టేకర్స్, నర్సింగ్ సిబ్బంది ఆడ/మగ వారు తెనాలి, రేపల్లె, గుంటూరు ఏరియాలలో పనిచేయుటకు కావలెను. జీ:16-25వేలు. 7893145549 / 7995123705

■ గుంటూరు హోమ్ కేర్ సర్వీసెస్, శ్రీమంతుల ఇళ్ళలో పనిచేయుటకు పెద్దవారిని, పేషంట్లను చూసుకొనుటకు వర్కర్స్ 24/7 కావలెను. రూం+భోజనం ఫ్రీ. జీ:15000-18000 ✆ 8010998737, 9030038481

■ Wanted Trained or untrained Teachers for 1st to 5th classes. Basic salary - 15000/-. GNR Model School, Guntur ✆ 8394795998, 9989592879

■ గుంటూరులోని సోలార్ సర్క్యూట్ సోలార్ కంపెనీలో పనిచేయుటకు ఎలక్ట్రికల్ టెక్నీషియన్ కావలెను. సంప్ర॥ ✆ 9440757763

■ ప్రముఖ స్టార్ హోటల్ గీతా రీజెన్సీ నందు పని చేయుటకు రెస్టారెంట్ వెయిటర్స్, హౌస్‌కీపింగ్(లేడీస్), ప్యాంట్రీ, స్టోర్స్, కిచెన్ అసిస్టెంట్స్, వాష్ ప్యాంట్రీ, సౌత్ఇండియన్ మాస్టర్స్, దోసె, పూరీ మాస్టర్స్, చైనీస్ మాస్టర్స్ మరియు ఆల్ రౌండర్ మాస్టర్స్, వెంటనే కావలెను. అనుభవమునుబట్టి మంచి జీతం ఇవ్వబడును. సంప్ర॥ 4/1. అరండల్‌పేట, గుంటూరు. 98490 77525

■ నరసరావుపేట దగ్గర యలమంద ఊర్లో ప్రముఖ కంపెనీలో సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. డ్యూటీ 12 గం.జీ 10,500/ఇన్సెంటివ్స్ PF,ESI రూమ్ + భోజనం వసతి కలదు ✆ 73866 88787

■ చీరాల ITC డిస్ట్రిబ్యూటర్ వద్ద పనిచేయుటకు గోడౌన్ ఇన్‌చార్జ్–2 సూపర్‌వైజర్స్–1 సేల్స్ మెన్స్–4 డెలివరీ బాయ్స్–2 కావలెను. చీరాల పరిసర ప్రాంతాల వారికి ప్రాధాన్యం ఇవ్వబడును. ✆ 98011 28888.

■ Urgent Requirement for SSNP school CBSE Martur, Bapatla. Eng. MA B.Ed-1, BA B.Ed -1, Maths MSc B.Ed-1 B.Sc B.Ed -2, Science B.Sc B.Ed -2, M.Com- 1, MBA -1 MCA -1, Computer & Admin assistants -2 Male & Female Warden-2, Nurse -1, PRO -1 Ph. ✆ 93986 87894, 91004 63624.

■ ప్రముఖ కంపెనీలో పార్ట్ టైం మాన్యువల్ రైటింగ్ వర్క్ చేయుటకు స్త్రీలు కావలెను. వీక్లీ పేమెంట్ 3500/- మీ పేరు, అడ్రస్ కాల్/ వాట్సప్ చేయగలరు. 95028 15217

■ చీరాలలోని టిప్‌టాప్ డ్రైక్లీనర్స్ షాపు నందు పనిచేయుటకు పురుషులు కావలెను 18 నుండి 30 సం॥ జీతం 10 వేలు చీరాల వారికి ప్రాధాన్యం ✆ 96034 63553

■ చీరాల నటరాజ్ జ్యూయలరీ మార్ట్ నందు పనిచేయుటకు సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ M/F కావలెను వయస్సు 21–30 ఆకర్షణీయమైన జీతం ESI, PF సౌకర్యం ✆ 92087 99999

■ బ్రాహ్మణుల ఇంట్లో వుండి 24 గం. ఇంటి పని వంటపని చేయుటకు మనుషులు కావలెను. 24 గం॥ బేబి కేర్ టేకర్ కావలెను. జీ॥ 20-30 వేలు బ్రాహ్మణులు కావలెను. ✆ 9676744152, 949200455

■ త్రివేణి హోంకేర్ హైదరాబాద్‌నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్/ నర్సులు కావలెను. ఫ్రీ వసతి+భోజనం. జీ : 18K. Ph: 9640400073, 9160900024

సాక్షి క్లాసిఫైడ్స్ గుంటూరు ప్యాక్ రూ.475/- మాత్రమే (4 లైన్లు) ప్రతి అదనపు లైను రూ.100/- మాత్రమే ప్రతి 3 ప్రకటనలకు 2 ప్రకటనలు ఉచితం ప్రతి ప్రకటనపై G.S.T. 5% అదనం ఈ సెక్షన్‌లో ప్రకటనల కొరకు సంప్రదించండి గుంటూరు 7075167541 7075167663

గమనిక: సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రత్యుత్తరం ఇవ్వాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

తనిఖీల్లో రూ.12.50 లక్షలు స్వాధీనం

ముప్పాళ్ళ: ఎన్నికల నిబంధనలకు విరుద్ధంగా కారులో నగదుతో ప్రయాణిస్తున్న వ్యక్తి వద్ద నుంచి నగదును స్వాధీనం చేసుకున్నట్లు ముప్పాళ్ల ఎస్ఐ పి.హజరతయ్య శుక్రవారం తెలిపారు. స్థానిక పోలీస్‌స్టేషన్ ఎదురు నరసరావుపేట-సత్తెనపల్లి ప్రధాన రహదారిపై పోలీసు సిబ్బందితో వాహన తనిఖీలు చేస్తుండగా నరసరావుపేట మండలం రావిపాడు గ్రామానికి చెందిన మెడబలిమి రాజేష్‌కుమార్ సత్తెనపల్లి నుంచి కారులో రూ.12.50 లక్షల నగదుతో వెళుతున్నట్లుగా గుర్తించారు. నగదుకు సంబంధించి ఎటువంటి రశీదులు లేకపోవటంతో స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ తెలిపారు.

ఏడులోపు ఓటరు స్లిప్‌లను పంపిణీ చేయండి

నరసరావుపేట: ఓటరు సమాచార స్లిప్పులను ఈనెల ఏడో తేదీలోపు సంబంధిత ఓటర్లకు పంపిణీ చేయాలని జిల్లా ఎన్నికల అధికారి శివశంకర్ లోతేటి సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం సాయంత్రం కలెక్టర్ కార్యాలయంలోని ఎస్ఆర్ శంకరన్ వీడియో కాన్ఫరెన్స్ హాలునుంచి రిటర్నింగ్ అధికారులు, మున్సిపల్ కమిషనర్లతో వెబెక్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ఓటర్ స్లిప్పులను త్వరితగతిన అందించేలా చర్యలు చేపట్టాలన్నారు. ప్రణాళికాబద్ధంగా వ్యవహరించి స్లిప్పులను అందజేయాలన్నారు. అడ్రస్లు లేని ఎపిక్ కార్డులను సంబంధిత రిటర్నింగ్ అధికారులు ఓటర్లకు అందేవిధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఐదో తారీఖున నిర్వహించే సెక్టర్ అధికారుల శిక్షణ కార్యక్రమంలో ఈవీఎంల భద్రతపై తగు సూచనలు సలహాలు అందజేసి ఈవీఎం మిషన్ల భద్రతపై అవగాహన కల్పించాలన్నారు. హోం ఓటింగ్ ప్రక్రియపై ఎప్పటికప్పుడు వివరాలు అందించాలని తెలిపారు. మాక్ పోలింగ్ ద్వారా విలువడిన కాగితాలను ష్ డ్లింగ్ మిషన్ ద్వారా డిస్ట్రాయ్ చేయాలని తెలిపారు. ట్రైనీ కలెక్టర్ కల్పశ్రీ, జిల్లా రెవెన్యూ అధికారి కె.వినాయకం, నోడల్ అధికారులు పాల్గొన్నారు.

రేపు గిరిజనుల ఆత్మీయ సమ్మేళనం

కారెంపూడి: వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఎస్టీల ఆత్మీయ సమావేశం మాచర్ల మానుకొండ కల్యాణ మండపంలో ఆదివారం ఉదయం జరుగుతుందని పార్టీ ఎస్టీ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు మేరాజోత్ హనుమంత నాయక్ తెలిపారు. ఈ నేపథ్యంలో గిరిజన నాయకులతో కలసి ఆయన మండలంలోని సుగాలి, ఎరుకల, యానాది కాలనీలలో తండాలలో శుక్రవారం పర్యటించారు. అక్కడ వారిని కలసి సమావేశానికి తరలివచ్చి ప్రభుత్వ విప్ పిన్నెల్లి రామకృష్ణారెడ్డికి సంఘీభావం తెలపాలని విజ్ఞప్తి చేశారు. ఎస్టీల అభ్యున్నతికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేసిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల ద్వారా ఎస్టీల జీవన ప్రమాణాలు మెరుగయ్యాయన్నారు. మరింతగా అభివృద్ధి చెందేందుకు ఎస్టీలు ఐకమత్యంగా ఉండి వైఎస్సార్ సీపీకి మద్దతు తెలపాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. వివిధ హోదాల ఎస్టీ సంఘాల నాయకులు సభావత్ రవి నాయక్, రమావతు మాధ్యానాయక్, రమావతు శ్రీను నాయక్, యాకసిరి తిరుపతిరావు పాల్గొన్నారు.

అభివృద్ధి మంత్రం..

ఆరోపణల కుతంత్రం

- సంక్షేమ మంత్రంతో దూసుకుపోతున్న వైఎస్సార్ సీపీ అభ్యర్థి అన్నాబత్తుని శివకుమార్
- ఆకర్షితులై వందల సంఖ్యలో పార్టీలో చేరుతున్న టీడీపీ, జనసేన కార్యకర్తలు
- ఖాళీ అవుతున్న కూటమి పార్టీలను చూసి ప్రతిపక్ష అభ్యర్థి నాదెండ్ల మనోహర్ వర్గం డీలా
- ఫ్రస్టేషన్‌తో శివకుమార్‌పై అవినీతి ఆరోపణల ప్రచారం
- వ్యక్తిత్వ హననానికీ పాల్పడుతున్న వైనం
- ప్రతిపక్ష పార్టీల వ్యవహారశైలిని అసహ్యించుకుంటున్న స్థానికులు

ఆంధ్రాప్యారిస్‌లో తారస్థాయికి చేరిన ఎన్నికల ప్రచారం



కొల్లిపర మండలం వల్లభాపురంలో శివకుమార్‌కు జన నీరాజనం

తెనాలి: ఆంధ్రాప్యారిస్ తెనాలిలో అభ్యర్థుల ప్రచారం తారాస్థాయికి చేరుకుంది. అధికార వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి, సిట్టింగ్ ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ ప్రచారంలో దూసుకెళుతున్నారు. కుటుంబ సభ్యులు, చైర్‌పర్సన్‌తో సహా ప్రచారాన్ని ముమ్మరంగా చేస్తున్నారు. టీడీపీ, జనసేన పార్టీల నుంచి కార్యకర్తలు ప్రతిరోజూ వైఎస్సార్ సీపీలో చేరుతూ జై శివకుమార్ అంటుంటే, ఖాళీ అవుతున్న కూటమి పార్టీలను చూసుకుంటూ ప్రతిపక్ష అభ్యర్థి, జనసేన పీఏసీ చైర్మన్ నాదెండ్ల మనోహర్ వర్గం డీలా పడుతోంది. కూటమి పార్టీల నేతలపై సిట్టింగ్ ఎమ్మెల్యే శివకుమార్‌పై అవినీతి ఆరోపణలు చేయిస్తున్నారు. వ్యక్తిత్వ హననానికీ పాల్పడటాన్ని స్థానికులు అసహ్యించుకుంటున్నారు.

రూ.1800 కోట్ల సంక్షేమం.. 27 వేలమందికి ఇళ్ల స్థలాలు

నవరత్నాలు - పేదలందరికీ సంక్షేమం కింద రూ.1800 కోట్ల సంక్షేమాన్ని అందించిన ఎమ్మెల్యే శివకుమార్, గతంలో రికార్డు స్థాయిలో 27 వేలమందికి ఇళ్లస్థలాలను పంపిణీ చేయగలిగారు. ప్రత్యేకంగా సభలు జరిపి మరీ అర్హులైన ప్రతిఒక్కరినీ జల్లెడ పట్టి ఎంపిక చేశారు. అగ్రవర్ణాల్లోని పేదలకు ఈబీసీ నేస్తం కింద గరిష్టంగా సాయమందేలా చూశారు. 'గడప గడపకు మన ప్రభుత్వం'లో 20 నెలలపాటు నియోజకవర్గంలో ప్రతి ఇంటికి వెళ్లారు. ఎమ్మెల్యే శివకుమార్ తన ప్రచారంలో వీటన్నిటినీ ప్రస్తావిస్తున్నారు. తన సతీమణి అన్నాబత్తుని పుష్ప, మున్సిపల్ చైర్‌పర్సన్ తాడిబోయిన రాధికలు జట్టుగా పట్టణంలో ప్రచారం చేస్తున్నారు. శివకుమార్ తనయులు అన్నాబత్తుని సత్యనారాయణ తెనాలి రూరల్ మండలం, అఖిల్ గణేష్ కొల్లిపర మండలంలో ఇంటింటి ప్రచారాన్ని కొనసాగిస్తున్నారు.



29వ వార్డులో టీడీపీని వీడి వైఎస్సార్ సీపీలో చేరిన కార్యకర్తలతో ఎమ్మెల్యే శివకుమార్

కరోనా టైంలోనూ జనంతోనే ..

వైఎస్సార్ సీపీ అభ్యర్థి అన్నాబత్తుని శివకుమార్ తెనాలిలోనే నివాసం. అధికారం చేపట్టాక వచ్చిన కరోనా ప్రజలకు కంటిమీద కునుకు లేకుండా చేసింది. టెస్ట్, ట్రేసింగ్, ట్రీట్‌మెంట్ విధానాన్ని తెనాలిలో పక్కాగా అమలును ఎమ్మెల్యే శివకుమార్ దగ్గరుండి పర్యవేక్షించారు. జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో పడకల పెంపు, 220 పడకలకు ఆక్సిజను సదుపాయం, టిడ్కో గృహాల్లో కోవిడ్ కేర్ సెంటర్ నిర్వహణను నిరంతరం సమీక్షించారు. అర్ధరాత్రి ఫోను చేసినా, ఆసుపత్రిలో పడకల కేటాయింపు, ఆక్సిజను అందేలా చూశారు. ప్రతిరోజూ బాధితులకు స్వయంగా ఫోన్లు చేస్తూ ధైర్యం చెప్పారు. వైద్య సాయం సరిగా లేదంటే వెంటనే అందేలా చూశారు. పట్టణం కూడళ్లలో హెల్ప్ డెస్కులను ఏర్పాటుచేశారు. పార్టీ వర్గాలతో ఎక్కడికక్కడ ప్రజలకు నిత్యావసరాలు, కూరగాయలను అందించారు. పేదలకు అన్నదానలు చేయించారు. తాను కరోనా బారిన పడినా సరే.. ఏ ఒక్కసేవకు అవరోధం లేకుండా చూశారు.

తొంగి చూడని నాదెండ్ల

తెనాలిలో సొంత ఇల్లు ఉన్నప్పటికీ హైదరాబాద్‌లో ఉండే నాదెండ్ల మనోహర్ కరోనా రోజుల్లో తెనాలికేసి తొంగి చూసిన పాపాన పోలేదని జనం గుర్తుచేసుకుంటున్నారు.

లోకల్ శివన్న

లోకల్ శివన్నగా పిలుచుకునే శివకుమార్ గత అయిదేళ్లుగా నిత్యం ప్రజల్లోనే ఉన్నారు. సామాన్యుడు సైతం పెళ్లి కార్డు ఇచ్చి 'అన్నా రావాలన్నా' అంటే చాలు కచ్చితంగా వెళ్తారు. కష్టాల్లోనూ పలకరిస్తూ వచ్చారు. గత అయిదేళ్లలో 6,254 కార్యక్రమాలను హాజరయ్యానని ధైర్యంగా ఎమ్మెల్యే శివకుమార్ చెబుతున్నారు.

రెండు నెలల ముందు వరకు జాడే లేదు..

నాదెండ్ల మనోహర్ కరోనా రోజుల్లో కనిపించకపోవటం అటుంచి, ఎన్నికలకు రెండు నెలలు ముందువరకు తెనాలిలో లేరనేది వాస్తవం. జనసేనలో నెంబర్ టూగా ఉన్నందున, తెనాలినుంచి పోటీకి అన్నీ సిద్ధంచేసుకున్న టీడీపీ మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్ర ప్రసాద్‌కు మొండిచెయ్యి చూపేలా చేయగలిగారు. ప్రచారంలో తాను రోడ్‌షోలకు పరిమితమైతే, ఆయన సతీమణి డాక్టర్ మనోహరం ఇంటింటి ప్రచారం చేస్తున్నారు.

నాదెండ్ల హయాంలో లీకులు.. కమీషన్లు

తెనాలికి పూర్వవైభవం తీసుకొస్తానని చెబుతున్న నాదెండ్ల మనోహర్ హయాంలో చేపట్టిన పథకాలు ఇప్పటికీ పూర్తిస్థాయిలో వినియోగం కాలేదు. రాష్ట్ర వాటా జమతో కేంద్రప్రభుత్వం తెనాలికి రక్షిత మంచినీటి పథకం మంజూరు చేసింది. ప్రకాశం బ్యారేజీ దగ్గర్లోని సీతానగరం నుంచి ప్రత్యేక పైపులైనుతో తెనాలికి మంచి నీటిని తరలించి ఓవర్‌హెడ్ ట్యాంకుల ద్వారా ప్రతి ఇంటికీ సరఫరా పథకం ఉద్దేశం. ఆరంభం నుంచి నేటికీ కొనసాగుతున్న పైప్‌లైన్ లీకేజీలు పథకం నాణ్యత డొల్లతనానికి నిదర్శనం. గత నెలలోనే ప్రధాన పైప్‌లైన్‌కు సైతం ఆత్మకూరు వద్ద భారీ లీకేజీ ఏర్పడి, మంచినీరు పంటపొలాలను ముంచేసింది. పథకం నాణ్యతా లోపానికి కారణం మనోహరే చెప్పాల్సి ఉంది.

- నాదెండ్ల హయాంలోనే చేపట్టిన పెదరావూరు - నందివెలుగు మధ్య నాలుగు లైన్ల రహదారి ఇప్పటికీ కలెవరంను కూడా దాటకపోవటాన్నీ ప్రజలు ప్రస్తావిస్తున్నారు. ప్రణాళిక లేకపోవటం, అప్పట్లో కమీషన్ల వ్యవహారంతోనే రహదారి నిర్మాణం మధ్యలోనే ఆగిందంటారు. మిగిలిన అభివృద్ధి పనులన్నింటినీ నాదెండ్ల మనోహర్, తన సామాజికవర్గానికే చెందిన ఎన్నారైకు కట్టబెట్టిన విషయమూ స్థానికులకు తెలుసు. పెద్ద పనుల సంగతటుంచితే ఆయన హయాంలో ఆటోలు, తోపుడుబండ్ల నుంచి కూడా కమీషన్ల రాజ్యం నడిచిందనీ చెబుతారు. చెప్పుకునేందుకు ఏమీ లేక ఎమ్మెల్యే శివకుమార్‌పై అవినీతి ఆరోపణలు చేయిస్తున్నారనే విమర్శలున్నాయి.







ప్రచార పర్వం

వైఎస్సార్ సీపీ తూర్పు నియోజకవర్గ అభ్యర్థి షేక్ నూరిఫాతిమా శుక్రవారం 2వ డివిజన్‌లో ఎన్నికల ప్రచారం నిర్వహించి, స్థానికులను ఓటు అభ్యర్థించారు. - పట్నంబజారు

వైఎస్సార్ సీపీ గుంటూరు పార్లమెంట్ అభ్యర్థి కిలారి వెంకట రోశయ్య, మంగళగిరి ఎమ్మెల్యే అభ్యర్థి మురుగుడు లావణ్య, ఎమ్మెల్యే ఆర్కేలు తాడేపల్లి రూరల్ పరిధిలోని కొలనుకొండ, వడ్డేశ్వరంలలో ఎన్నిక ప్రచారం నిర్వహించారు. - తాడేపల్లి రూరల్

వైఎస్సార్ సీపీ తాడికొండ అభ్యర్థి మేకతోటి సుచరిత తాడికొండ మండలం గరికపాడు, ఫణిదరం దామరపల్లి, బండారుపల్లి గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించి, ప్రజలకు సంక్షేమ పథకాలు వివరించారు. - తాడికొండ

వాకర్స్‌తో కిలారి మాటామంతి

- స్టేడియంలు, వాకింగ్ ట్రాక్‌ల అభివృద్ధికి కృషి చేస్తానని హామీ



పట్నంబజారు: గుంటూరు జిల్లా పరిధిలోని స్టేడియంలు, వాకింగ్ ట్రాక్‌లను పూర్తిస్థాయిలో అభివృద్ధి చేస్తామని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ గుంటూరు పార్లమెంట్ అభ్యర్థి కిలారి రోశయ్య పేర్కొన్నారు. గుంటూరు నగరం తూర్పు నియోజకవర్గంలో ఉన్న బ్రహ్మానందరెడ్డి స్టేడియం, ఆర్టీసీ కాలనీలోని వాకింగ్ ట్రాక్‌లను శుక్రవారం ఆయన పరిశీలించారు. వాకర్స్‌తో కలిసి వాకింగ్ చేస్తూ..అక్కడ ఉన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఇప్పటికే బీఆర్ స్టేడియంను తూర్పు ఎమ్మెల్యే షేక్ మొహమ్మద్‌ముస్తఫా అభివృద్ధి చేశారన్నారు. గుంటూరు పార్లమెంట్ అభ్యర్థిగా నిలబడుతున్న తనని, తూర్పు నియోజకవర్గ అభ్యర్థి షేక్ నూరిఫాతిమాను అఖండ మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.

'హోం ఓటింగ్'కు 15 బృందాలు



మంగళగిరి: మంగళగిరి అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో 85 సంవత్సరాలు పైబడిన వారు 212 మంది ఓటర్లు, 40 శాతం పైబడి వైకల్యం కలిగిన దివ్యాంగులు 240 మంది మొత్తం 452 మంది ఓటర్లు హోం ఓటింగ్‌ను ఎంపిక చేసుకున్నట్లు నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి, జేసీ రాజకుమారి శుక్రవారం తెలిపారు. వీరి కొరకు 15 పోలింగ్ బృందాలను నియమించినట్లు ఆమె తెలిపారు. ఈ బృందాలు ఈనెల 6వ తేదీ వరకు రూట్ ప్లాన్ ప్రకారం ఓటర్ల ఇంటికి వెళ్లి ఓటింగ్ ప్రక్రియ నిర్వహించనున్నట్లు తెలిపారు. ఎవరైనా వారి ఇంటి వద్ద లేనట్లయితే మళ్లీ ఈనెల 7, 8 తేదీల్లో మరొక సారి వారి ఇంటికి వెళ్లి ఓటింగ్ ప్రక్రియ నిర్వహించనున్నట్లు తెలిపారు. పోటీలో ఉన్న అభ్యర్థులు లేదా వారి ఎన్నికల ఏజెంట్లు, బూత్ లెవల్ ఏజెంట్స్ ప్రక్రియ గమనించడానికి వెళ్లవచ్చునని తెలిపారు. నియోజకవర్గంలో తొలిఓటు నేరెళ్ల జయలక్ష్మి వేసినట్లు రాజకుమారి తెలిపారు.

కొలనుకొండలో జనసేన, టీడీపీకి భారీ షాక్

వైఎస్సార్ సీపీలో చేరిన ఆయా పార్టీల నేతలు



తాడేపల్లిరూరల్: ఎన్నికలు సమీపిస్తున్న వేళ కొలనుకొండలో టీడీపీ, జనసేనలకు భారీ షాక్ తగిలింది. ఆ పార్టీల నుంచి భారీ సంఖ్యలో నేతలు శుక్రవారం మంగళగిరి ఎమ్మెల్యే అభ్యర్థి మురుగుడు లావణ్య, ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి (ఆర్కే), ఆప్కో మాజీ చైర్మన్ గంజి చిరంజీవిల ఆధ్వర్యంలో వైఎస్సార్ సీపీలో చేరారు. పార్టీలో చేరిన వారిలో ఇఫ్రాన్, నాగూర్, బాజి, శ్రీను, ముస్తఫా, శ్రీనాథ్, వివేక్, అప్పారావు, సందీప్, కోటేశ్వరరావు, హరీష్, సుబ్బారావు, నాంచారయ్య, తదితరులు ఉన్నారు.

మాదిగలందరి మద్దతు రజినమ్మకే



పోస్టర్లు ఆవిష్కరిస్తున్న మంత్రి విడదల రజిని, ఎమ్మెల్యే మద్దాళి గిరి, నవ్యాంధ్ర ఎమ్మార్పీఎస్ నాయకులు, తదితరులు

- ప్రకటించిన నవ్యాంధ్ర ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు భరత్
- మంత్రి నివాసానికి వచ్చి సంఘీభావం తెలిపిన కమిటీ సభ్యులు

పట్నంబజారు: గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలో మాదిగలందరి మద్దతు రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి, వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి విడదల రజినికే ఉందని నవ్యాంధ్ర ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు భరత్ తెలిపారు. స్థానిక శ్యామలానగర్ రెండో లైనులోని మంత్రి నివాసానికి నవ్యాంధ్ర ఎమ్మార్పీఎస్ రాష్ట్ర, జిల్లా కమిటీల సభ్యులు చేరుకుని మంత్రికి మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా మంత్రి విడదల రజిని మాట్లాడుతూ ఎస్సీల అభ్యున్నతికి కృషి చేసిన ఏకైక వ్యక్తి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మాత్రమే అని చెప్పారు. ఎన్నో సంక్షేమ పథకాల ద్వారా వారి ఆర్థిక అభివృద్ధికి కృషి చేశారని కొనియాడారు. ఎస్సీలకు డీబీటీ ద్వారా ఐదేళ్లలో రూ.45,412 కోట్లు, నాన్ డీబీటీ ద్వారా రూ.23,469 కోట్లు అందించామని చెప్పారు. మొత్తం జనాభాలో కనీసం 50 శాతం ఎస్సీలు ఉండి, ఎస్సీల జనాభా 500కు పైన ఉన్న ఆవాసాలను ప్రత్యేక పంచాయతీలుగా ఏర్పాటుచేస్తామని ప్రస్తుత మేనిఫెస్టోలో జగనన్న ప్రకటించారని తెలిపారు. అధికారంలోకి వచ్చాక చేసి తీరతామన్నారు. మాట ఇస్తే మడమతిప్పని నాయకుడు జగనన్న అని చెప్పారు. పశ్చిమ ఎమ్మెల్యే మద్దాళి గిరి మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, ఓసీలలోని పేద వర్గాల సంక్షేమానికి సీఎం జగన్ కృషి చేశారన్నారు. ఎస్సీలకు ప్రత్యేక పంచాయతీలను ఏర్పాటుచేయడం ద్వారా వారి ఆత్మ గౌరవం మరింతగా పెరుగుతుందని తెలిపారు. నవ్యాంధ్ర ఎమ్మార్పీఎస్ నాయకులు మాట్లాడుతూ గుంటూరు పశ్చిమలో విడదల రజిని గెలుపుకోసం కృషి చేస్తామని చెప్పారు. ఎస్సీల అభ్యున్నతికి మంత్రి ఎంతో కృషి చేశారని తెలిపారు. చిలకలూరిపేట యార్డు చరిత్రలో తొలిసారి ఎస్సీలకు చైర్మన్ పదవి ఇవ్వడం, చిలకలూరిపేట పట్టణనడి బొడ్డున అంబేడ్కర్ విగ్రహాన్ని ఏర్పాటుచేయడం లాంటి ఎన్నో పనులు మంత్రి రజిని చేశారని కొనియాడారు. ఈ సందర్భంగా వైఎస్సార్ సీపీకి నవ్యాంధ్ర ఎమ్మార్పీఎస్ మద్దతుపై కరపత్రాలు ఆవిష్కరించారు. నవ్యాంధ్ర ఎమ్మార్పీఎస్ నాయకులు నాని, బాబు విజయ్, అరుణ్ ఉన్నారు. వీరితో పాటు మరో 30 మంది వరకు మాదిగ సంఘాల నాయకులు ఉన్నారు.

రేపు వైద్య విద్య కోర్సుల ప్రవేశ పరీక్ష 'నీట్'

- గుంటూరు, పొన్నూరు, తెనాలిలో 10 పరీక్ష కేంద్రాలు
- హాజరు కానున్న 4,089 మంది విద్యార్థులు
- మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 5.20 వరకు పరీక్ష
- మధ్యాహ్నం 1.30 తరువాత నో ఎంట్రీ



నీట్ పరీక్ష కేంద్రం వద్ద విద్యార్థినులను తనిఖీ చేస్తున్న సిబ్బంది (ఫైల్)

గుంటూరు ఎడ్యుకేషన్: వైద్య విద్య కోర్సుల్లో ప్రవేశానికై ఆదివారం జరగనున్న జాతీయస్థాయి అర్హత, ప్రవేశ పరీక్ష (నీట్)కు కఠిన నిబంధనలు అమలు కానున్నాయి. గుంటూరు జిల్లావ్యాప్తంగా దరఖాస్తు చేసిన 4,089 మంది విద్యార్థులకు గుంటూరు నగర పరిధిలో ఏడు కేంద్రాలతో పాటు పొన్నూరులో ఒకటి, తెనాలిలో 2 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేశారు. మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 5.20 గంటల వరకు ఆఫ్‌లైన్ విధానంలో పరీక్ష జరగనుంది. పరీక్ష కేంద్రాల వద్ద నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్‌టీఏ) నిబంధనల మేరకు ప్రతి ఒక్క విద్యార్థినీ క్షుణ్ణంగా తనిఖీ చేయాల్సి ఉండటంతో విద్యార్థులు కనీసం రెండు గంటల ముందుగా పరీక్ష కేంద్రాలకు చేరుకోవాల్సి ఉంది. మధ్యాహ్నం 1.30 తరువాత విద్యార్థులను పరీక్ష కేంద్రాల్లోనికి అనుమతించబోమని ఎన్‌టీఏ ప్రకటించింది. నీట్ దరఖాస్తు సమయంలో విద్యార్థులకు అందజేసిన ఇన్‌స్ట్రక్షన్ మాన్యువల్‌లో పొందుపర్చిన నియమావళిని విధిగా పాటించాల్సి ఉంది.

విద్యార్థులు వీటిని వెంట తెచ్చుకోవాలి..

విద్యార్థులు ప్రింటవుట్ అడ్మిట్‌కార్డుతో పాటు నీట్ దరఖాస్తు సమయంలో ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేసిన పాస్‌పోర్ట్ సైజుఫొటోను తమ వెంట తెచ్చుకోవాలి. మరొక పాస్‌పోర్ట్ సైజు ఫొటోను ఎగ్జామినేషన్ హాల్లో హాజరు నమోదు సమయంలో అటెండెన్స్ షీట్‌పై అతికించాల్సి ఉంది. దీంతో పాటు పోస్ట్ కార్డ్ సైజు వైట్ బ్యాగ్రౌండ్‌తో కూడిన కలర్ ఫొటోను అడ్మిట్‌కార్డుతో పాటు డౌన్‌లోడ్ చేసుకున్న ప్రొఫార్మాపై అతికించి ఇన్విజిలేటర్‌కు అందజేయాలని నియమావళిలో పొందుపర్చారు. ఆధార్, పాన్, డ్రైవింగ్ లైసెన్స్, ఓటర్ ఐడీ, రేషన్ కార్డు, 12వ తరగతి అడ్మిషన్ కార్డులలో ఏదో ఒక ఒరిజినల్ గుర్తింపుకార్డును వెంట తీసుకెళ్లాలి. శారీరక వైకల్యం గల విద్యార్థులు సంబంధిత ఒరిజినల్ ధ్రువీకరణ పత్రాన్ని వెంట తీసుకెళ్లాలి. ట్రాన్స్‌పరెంట్ వాటర్ బాటిల్‌ను తీసుకెళ్లేందుకు అనుమతి ఉంది. పెన్నులను పరీక్ష కేంద్రాల్లోనే ఇస్తారు.

నీట్ జరిగేది ఇలా..

- పరీక్ష కేంద్రాలకు చేరుకున్న విద్యార్థులను క్షుణ్ణంగా తనిఖీ చేసిన తరువాత ఒక్కొక్కరిగా లోపలికి పంపుతారు. మధ్యాహ్నం 1.30 వరకు అనుమతించిన తరువాత పరీక్ష కేంద్రాల ప్రధాన గేట్లను మూసివేస్తారు.
- పరీక్ష కేంద్రాల్లోకి వచ్చిన విద్యార్థులను మధ్యాహ్నం 1.15 నుంచి కేటాయించిన సీట్లలో కూర్చోబెడతారు.
- మధ్యాహ్నం 1.30 నుంచి ఇన్విజిలేటర్లు విద్యార్థుల అడ్మిట్ కార్డులను తనిఖీ చేసి, పరీక్ష రాసేందుకు పాటించాల్సిన ముఖ్యమైన నిబంధనలను తెలియజేస్తారు. తదుపరి మధ్యాహ్నం 2 గంటలకు ఖచ్చితంగా పరీక్షను ప్రారంభిస్తారు. విద్యార్థులను పరీక్ష పూర్తయ్యే వరకు బయటకు పంపించరు.

తెనాలిలో రెండు పరీక్ష కేంద్రాలు..

తెనాలి: దేశవ్యాప్తంగా ఈనెల 5వ తేదీన జరగనున్న నేషనల్ ఎలిజిబిలిటీ ఎంట్రన్స్ టెస్ట్ (నీట్)కు తెనాలిలో రెండు కేంద్రాలను ఎంపిక చేశారు. మొత్తం 377 మంది విద్యార్థులకు స్థానిక వెస్ట్‌బెర్రీ పాఠశాల, వివేకానంద సెంట్రల్ స్కూల్‌లో పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశారు. పరీక్షలకు సిటీ కో-ఆర్డినేటర్‌గా వ్యవహరిస్తున్న వెస్ట్‌బెర్రీ స్కూల్ ప్రిన్సిపాల్ టీవీ సుబ్రహ్మణ్యం శుక్రవారం వివరాలను తెలియజేశారు.

వైఎస్సార్ సీపీలో పలువురికి పదవులు



పట్నంబజారు: వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు ప్రత్తిపాడు నియోజకవర్గానికి చెందిన నంబూరి శ్రీనివాస్‌ను తాడికొండ అసెంబ్లీ నియోజకవర్గ అదనపు ఎన్నికల పరిశీలకులుగా నియమిస్తూ ఆదేశాలు వెలువడ్డాయి.

- గుంటూరు తూర్పు నియోజకవర్గానికి చెందిన తుళ్లూరు సూరిబాబును జిల్లా ప్రధాన కార్యదర్శి (ఎలక్షన్)గా నియమిస్తూ ఆదేశాలు వెలువడ్డాయి.
- వైఎస్సార్ సీపీ తాడికొండ నియోజకవర్గం మేడికొండూరు యువజన విభాగం అధ్యక్షుడిగా కొరివి అజయ్, ఫిరంగిపురం మండల యువజన విభాగం అధ్యక్షుడిగా పోలిశెట్టి శివఅయ్యప్పలను నియమిస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి.
- పల్నాడు జిల్లాకు చెందిన ఆరిమండ వరప్రసాద రెడ్డిని గుంటూరు పార్లమెంట్ నియోజకవర్గ ఎన్నికల పరిశీలకులుగా నియమిస్తూ ఆదేశాలు వెలువడ్డాయి. ఈమేరకు శుక్రవారం కేంద్ర పార్టీ కార్యాలయం నుంచి ఉత్తర్వులు జారీ అయ్యాయి.

ర్యాండమైజేషన్‌పై అవగాహన అవసరం



ఎన్నికల పరిశీలకుల సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్ రెడ్డి

జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్ రెడ్డి

గుంటూరు వెస్ట్: పార్లమెంట్, అసెంబ్లీ నియోజకవర్గాలకు సంబంధించి జరుగుతున్న ర్యాండమైజేషన్ ప్రక్రియపై రాజకీయ పార్టీల ప్రతినిధులు అవగాహన కలిగి ఉండాలని జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్ రెడ్డి తెలిపారు. శుక్రవారం స్థానిక కలెక్టరేట్‌లోని వీడియో సమావేశ మందిరంలో ర్యాండమైజేషన్ ప్రక్రియను నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ గుంటూరు పార్లమెంట్‌తో సహా 7 అసెంబ్లీ నియోజకవర్గాలకు కేటాయించిన ఈవీఎంల ర్యాండమైజేషన్ జరుగుతుందన్నారు. జిల్లాలోని మొత్తం 1915 పోలింగ్ బూత్‌లున్నాయన్నారు. వీటిలో 1309 పోలింగ్ బూత్‌లకు వెబ్ కాస్టింగ్ నిర్వహిస్తున్నామన్నారు. 372 క్రిటికల్ పోలింగ్ కేంద్రాలకు మైక్రో అబ్జర్వర్లను నియమించామన్నారు. ఇంకా ఏమన్నా పోలింగ్ కేంద్రాలకు పర్యవేక్షణ అవసరమనుకుంటే వాటి వివరాలు అందజేయాలన్నారు. 85 సంవత్సరాలు దాటిన వారితో పాటు విభిన్న ప్రతిభావంతులకు ఇంటి వద్దే ఓటు హక్కును వినియోగించుకునేలా హోం ఓటింగ్ సౌకర్యం కల్పించామన్నారు. ఈ విధానంలో జిల్లాలోని 7 అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో 2347 మంది ఓటు హక్కును వినియోగించుకున్నారన్నారు. పోటీలో ఉండే అభ్యర్థులు తమ ఎన్నికల ఖర్చులకు సంబంధించి ఈ నెల 7, 10 తేదీల్లోనూ స్థానిక కలెక్టరేట్‌లోని ఎస్ఆర్ శంకరన్ సమావేశ మందిరంలో అందుబాటులో ఉంటారన్నారు. సమావేశంలో ఎన్నికల పరిశీలకులు నీరజ్ కుమార్, కార్తీక, సమావేశంలో గుంటూరు పార్లమెంట్ నియోజకవర్గ పోలీసు పరిశీలకులు సత్యరత్ అనురుధ్ పంకజ్, ఎస్పీ తుషార్ డూడీ, అసిస్టెంట్ కలెక్టర్ పవార్ స్వప్నిల్ జగన్నాథ్, జిల్లా అధికారులు పాల్గొన్నారు.